


## 17

మంచికంటి

# విభజన రేఖలు

అనుకున్నట్టుగా అన్నీ పనులూ చకచకా జరిగిపోతున్నాయి. అన్నింటి కంటే ముఖ్యమైన విషయమే వాయిదా పడుతూ ఉంది. ఆమెకు చెప్పే విషయమే.... ఎలా చెప్పాలన్నదే అర్థం కావడము లేదు. ఈ రోజు చెబుదాం ఈ రోజు చెబుదాం అనుకుంటున్నా రోజూ వాయిదా పడుతూనే ఉంది. అనుకుంటున్న సమయం మరీ దగ్గర పడుతుంది.

అసలు ఆ ఊహే ఎంత ఆనందాన్నిస్తుందో! ఎప్పుడెప్పుడు కమ్మని మట్టి పరిమళాలు సోకి తనువు పులకించి పోతుందో! ఎప్పుడు చల్లని గాలుల స్పర్శకి తనువు మైమరచి పోతుందో! ఎప్పుడెప్పుడు ఆత్మీయుల అనుబంధాలతో పెనవేసుకుపోతాననే ఆరాటం అంతకంతకూపెరిగి పోతుంది.

మరో వైపు మధూ పరిస్థితే ఏమీ అర్థంకాకుండా ఉంది. ఎన్నో ఆశలతో, ఎన్నెన్నో కోరికలతో రంగురంగుల కలల పల్లకీపై ఊరేగుతూ ఇక్కడకు వచ్చింది. ఈ నిర్ణయం చెబితే తను కనే కమ్మని కలలకు అంతరాయం కలగడం ఖాయం. ఈ అవాంతరానికి ఆమె తట్టుకోగలదా! ఈ మాట చెబితే తన మానసిక ధోరణి ఎలా ఉంటుంది.

అలాగని వొదిలేస్తే పిచ్చి ముదిరి ఉన్మాద స్థాయికి చేరేటట్టు ఉందే!

# పగలే చీకటి

యం.యస్. రాజు

సాక్షాలు లేకనే కదా
'న్యాయం' అన్యాయంగా
నల్లకోట్లు సాక్షిగా
నట్టింట నిలువెల్లా, దహించుకుపోతున్నది

మనం ఎన్నికున్నోళ్ళే కదా
దోచుకోవడాన్కి
దోచుకున్నది దాచుకోవడాన్కి
టీవీల సాక్షిగా తన్నుకుంటున్నది

కోరుకున్న ప్రియురాలు
పారిపోతున్నదనే కదా
తరిమి, తరిమి
యాసిడ్లతో అభిషేకిస్తున్నది

మానవత్వం మంటకలగబట్టే కదా
దవాఖానా మెట్లపై
ప్రసవపు నొప్పులతో
మాతృమూర్తి ప్రాణాలిడుస్తున్నది

ఇచ్చింది చాలలేదనేకదా
కాళ్ళ పారాణి ఆరకముందే
కట్టుకున్నోడే కడచేరుస్తున్నది.

ఇవన్నీ జరుగుతున్నది
అర్థరాత్రి అమావాస్య చీకట్లలో కాదు
కళ్ళుండీ గుడ్డిదైన సమాజంలో
పట్టపగటి చీకట్లో...

ఆ స్థితి నుండి ఎలాగైనా తనని తాను మనిషిగా మిగుల్చుకోవాలంటే తక్షణమే ఈ నిర్ణయాన్ని ఆమెకు చెప్పెయ్యాలి. ఇప్పుడు కూడా చెప్పకపోతే ఒక్కసారిగా జీర్ణించుకోలేదేమో! అయినా ఏదో ఒకరోజు చెప్పెయ్యాల్సిందే కదా!

ఇలాంటి నిర్ణయం తీసుకునే ముందు ఒక్క మాటైనా అడగాల్సిన బాధ్యత లేదా అని నిలదీస్తుందేమో! పెద్దగా అరిచి రచ్చ చేస్తుందా! కిందపడి దొర్లుతుందా! ఏదేమైనా ఇది నాజీవితానికి సంబంధించిన సమస్య. నాస్వేచ్ఛకు సంబంధించిన నిర్ణయం. నా మనసుకు నచ్చిన నిర్ణయం. ఎవరు ఏమి అనుకున్నా నా నిర్ణయంలో మార్పేమీ ఉండదు.

ఈ రోజు ఎలాగైనా చెప్పెయ్యాలి. ప్చ్ ఎంత ధృఢంగా నిర్ణయించుకున్నా చెప్పడం కొంచెం బాధగానే ఉంది. లోలోపల ఒక రకమైన అపరాధ భావనేదో వెనక్కులాగుతూ ఉంది. ఎవరికైనా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం బాధగానే ఉండొచ్చు. అయినా అన్ని ఏర్పాట్లూ జరిగి పోయాక ఇప్పుడు ఆలోచించి ప్రయోజనం లేదుకాదా!

"ఏయ్ వినోద్ నువ్వెందుకు ఈ మధ్య మరీ ముభావంగా ఉంటున్నావ్. ఎంతసేపటి నుండి పిలుస్తున్నానో తెలుసా! అయినా పలక్కుండా ఎక్కడో ఆలోచిస్తున్నావు. నాతోనే ఈ విధంగా ఉంటున్నావా లేక నీ ధోరణే మారిపోయిందా!" దగ్గరగా వొచ్చి కుర్చీలో కూర్చుంటూ ప్రశ్నవెంట ప్రశ్న సంధించసాగింది.

అవకాశం తన ముందుకే వొచ్చి కూర్చుంది. తనే హెచ్చరిస్తుంది కూడా. ఇంక చెప్పేయ్యాలి.....ఎలా.....ఎలా ప్రారంభించాలి. నోరు పెకలడం లేదే....

"మధూ నీతో కొంచెం మాట్లాడాలి."

"ఏంటి వినోద్ కొత్తగా మాట్లాడుతున్నావ్! కొంచెం మాట్లాడటమేమిటి? ఏందసలు విషయం నాతో చెప్పడానికి అంతలా తటపటాయిస్తున్నావు. విషయమేంటో చెప్పు" సూటిగా అడిగింది.

"ఇది మన జీవితానికి సంబంధించిన విషయం."

''ఏందోయ్ ఈరోజు వింతగా మాట్లాడుతున్నావు. జీవితాలను మలుపులు తిప్పే నిర్ణయమేదో తీసుకున్నట్టున్నావ్ అదేంటో చెప్పు.... చెప్పవయ్యా బాబూ" తొందరపెట్టసాగింది.

ఎంత గంభీరంగా ఉందమన్నా ఉండలేక పోతున్నానే. ఎంత ఈజీగా తీసుకుందామన్నా తీసుకోలేక పోతున్నానే. శరీరం ఎందుకింతలా కంపిస్తుంది.

ఆమె తన నిశితమైన చూపుల్తో అతన్ని అనుమానంగా చూడసాగింది.

"మధూ మనం ఇండియాకి వెళుతున్నాం?"

ఆమె విన్నదేమిటో ఒక్కక్షణం ఆమెకే అర్థం కాలేదు.

"ఏమిటి వినోద్ ఇప్పుడేదో అన్నావ్. జోకు చేస్తున్నావేంది?"

"నువ్వు విన్నది నిజమే మధూ మనం ఇండియాకు వెళ్తున్నాం."

''ఇండియాకా ! నీకేమన్నా పిచ్చా, మనమొచ్చి జస్ట్ సిక్స్ మంథ్స్ కూడా కాలేదు కదా ! మళ్ళీ ఇండియా కేంటి ! నువ్వేం మాట్లాడుతున్నావో తెలుస్తోందా !"

"నిజం మధూ మనమింక శాశ్వతంగా ఇండియాకి వెళ్ళిపోతున్నాం."

అతను జోక్ చెయ్యడం లేదనే విషయం తెలుస్తూనే ఉందామెకు. "శాశ్వతంగా ఇండియాకి వెళుతున్నామా ! ఇప్పుడేం అంత అగత్యం వచ్చిందంట. అస్సలు ఇలాంటి ఆలోచన ఎందుకు వచ్చిందసలు?

ఎక్కడెక్కడ వాళ్ళందరూ ఏదోక విధంగా ఇక్కడకు రావాలని కోరుకుంటుంటే ఇలాంటి భూలోక స్వర్గాన్ని వొదులుకొని ఇండియాకి పోవాలా ! ఇదసలు సాధ్యమయ్యే పనేనా!

ఏమి ఉందని పోతావు అక్కడకు. బ్లడీ సెన్స్‌లెస్ ఫెలోస్. ఇండియా ఇండియా అని తెగ ఉబలాట పడుతున్నావు. ఏముందక్కడ అంతా కల్చర్‌లెస్ ఫెలోస్. ఎప్పుడు చూసినా ఏదో ఒక గొడవ. అన్ కంట్రోల్డ్, టూ మచ్ పొల్యూటెడ్. అలాంటి చోటికి పోతావా. ఏంటో అక్కడ నువ్వు చేసేది?"

''అందుకే.... అందుకే నువ్వలా మాట్లాడుతున్నందుకే..... నువ్వలా ఆలోచిస్తున్నందుకే....ఇంత త్వరగా నిర్ణయం తీసుకోవాల్సి వొచ్చింది. ఎక్కడ పుట్టామో ఎలా పెరిగామో మర్చిపోతూ.... మన ఊళ్ళనీ మన వాళ్ళనీ అసహ్యించుకుంటున్నందుకే నేనీ నిర్ణయం తీసుకున్నాను. ఇక్కడ ఇంకా కొంతకాలం ఉంటే నువ్వు నువ్వు కాకుండా పోతావు. అందుకే... అందుకే నిన్ను చూసి తట్టుకోలేక పోతున్నాను. అస్సలు అక్కడ ఉండేది మనుషులే కాదు అనేట్టు ఉన్నావు."

''ఉన్న విషయాలే అంటున్నాను. తప్పేందంట. నేను చెప్పినవన్నీ నిజాలు కాదా !

"అవును నిజాలే. అందర్నీ నిందించడం కాదు. నువ్వు చేస్తున్న పనులు ఎలా ఉన్నాయ్. నీ బిహేవియర్ ఎలా ఉంది? నాన్న చనిపోతే కదా ఇండియాకి పోయింది అక్కడ ఏం చేశావో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకో. అక్కడి వాళ్లతో ఎలా బిహేవ్ చేశావో

ఒక్కసారి గుర్తు చేసుకో."

"ఓహో అదా సంగతి. ఇండియా నుండి వొచ్చినప్పటి నుండీ అంటీ ముట్టకుండా ఉంటున్నావు, అందుకేనా ఈ రాద్ధాంతమంతా, ఏం చేశాను ఆ ఐంద పల్లెటూళ్ళో ఉండలేక హోటల్లో ఉందామన్నాను. అదేనా నేను చేసిన తప్పు. వాళ్ళని రాసుకుని పూసుకొని తిరగలేదంటారు అంతేకదా! వాళ్ళతో మనకు అంత పనేంటంట. మీకేమీ తెలియదు. వాళ్ళతో మాట్లాడితే నాకది కావాలి ఇది కావాలి అంటూ గొంతెమ్మ కోరికలు కోరతారు. మనకేమన్నా ఊరక వొస్తున్నాయా డాలర్లు. రాత్రింబవళ్ళు కంప్యూటర్లతో కుస్తీలు పడుతుంటే వొస్తునాయి. అమెరికా నుండి వొచ్చాడంటే చాలు నాకేమిస్తావు నాకేమిస్తావని అందరూ అడిగేవాళ్ళే."

ఫ్లైట్ దిగినప్పటి నుండి గమనిస్తూనే ఉన్నాను. ఏసీ లేదంటావు. కారు లేదంటావు. మనుషులు డర్టీ డర్టీ. నీళ్ళు డర్టీ డర్టీ.....ఛీ....ఛీ వెధవ ఇండియా వెధవ ఇండియా అని ఎన్నిసార్లు అన్నావు. అసలు మనం అక్కడకు ఎందుకు పోయామో గుర్తుందా నీకు. నా జన్మకు కారకుడైన నా తండ్రి చనిపోతే, పుట్టెడు దుఃఖంతో ఉన్న మా అమ్మను ఓదార్చాల్సింది పోయి, అక్కడ సౌకర్యాలు సరిగ్గా లేవు. ఎవరూ నాకు అమర్చి పెట్టలేదనడం ఏమన్నా బాగుందా!

"అవునూ! నేను అతి జాగ్రత్తలే తీసుకున్నాను. అమెరికా నుండి ఇండియాకు పోయే వాళ్ళు ఎంత జాగ్రత్తగా ఉంటారో మీకు తెలియదా! ఎప్పుడేమౌతుందోననే భయం ఎవరికి ఉండదండీ. హెల్త్ పాడైతే మళ్ళీ అమెరికాకు తిరిగి రావడం ఇబ్బంది కాదా! అందుకే నా జాగ్రత్తలో నేనున్నాను. అది కూడా తప్పేనా!"

"తప్పో కాదా అంటే ఎవరు చెబుతారు చెప్పు. మనం ఎక్కడ పుట్టామో, ఎలా పెరిగామో గుర్తుంటే నువ్వా విధంగాప్రవర్తించవు. మావాళ్ళు నన్ను పెంచి పెద్ద జెయ్యడానికి, అందరితో సమానంగా చదువుకోవడానికీ ఎంత కష్టపడ్డారో నీకేం తెలుసు. వాళ్ళు తిన్నారో తినలేదో ఆ భగవంతుడికే తెలియాలి. రెండే రెండు జతల బట్టలుండేవి వాళ్ళకు. వాటితోనే సరిపెట్టుకుని, అడగకుండానే నాకు అన్నీ అమర్చి పెట్టేవాళ్ళు. ఎవరైనా ఎగతాళిగా ఏమైనా అంటున్నా ఒక్క చిరునవ్వుతో కొట్టి పడేసేవాళ్ళు.

అప్పుడు అంత కష్టాలూ కన్నీళ్ళతో బతికేరు కాబట్టీ ఇప్పుడు మీకు ఎంత డబ్బు కావాలంటే అంత తీసుకోండని చెప్తే మాకు డబ్బెందుకయ్యా మేమేం చేసుకుంటాము నీ దగ్గరే ఉంచుకో అంటారు నవ్వుతూనే. వాళ్ళేనా నీ వెధవ డాలర్లకు వెంట పడతారంటున్నావు.

అస్సలు అమెరికా రావాలనే కోరికే నాకు లేదు తెలుసా!"

"అయితే ఎందుకు వొచ్చావు ఇక్కడికి? నువ్వు ఇక్కడకు రాకుండా ఉంటే అస్సలు నిన్ను మేరేజి చేసుకునే దాన్నే కాదుగదా!"

"ఎందుకా మా నాన్న మాట కాదనలేక వచ్చానే. వాళ్ళూ వీళ్ళు అందరూ అమెరికా వెళుతుండారూ అని ఊళ్ళో గొప్పగా చెప్పుకుంటుంటే.... నాయనా నువ్వు కూడా అమెరికా పోతే చూడాలని ఉందిరా అనేవాడు నాన్న. ఆయన మాటను కాదన లేక ఆయన కోరిక తీర్చడానికే ఇక్కడికి వొచ్చాను గానీ నా కెరీర్ దృష్టితో మాత్రం ఇక్కడకు రాలేదు."

"నీకు మోజు ఉండి వొచ్చావో లేకుండా వొచ్చావో నాకు అవసరం లేదు. అమెరికా సంబంధం అయితేనే చేసుకుంటానని పట్టుబడితే మానాన్న నీకు ఇచ్చి పెళ్ళి చేశాడు. ఇప్పుడు నువ్వు ఏదో సాకు చెప్పి ఇండియాకి పోదామంటే ఎలా వీలు పడుతుంది. ఇటీజ్ జెస్ట్ ఇంపాజిబుల్. కలలో కూడా జరగని పని. ఏవేవో సాకులు చెప్పి ఇండియాకు పోవాలనడం మీనింగ్ లెస్" విషయాన్ని రెండు ముక్కల్లో తేల్చేసింది మాధవి.

"ఇంత తొందరగా నిర్ణయం తీసుకోకపోతే ఇంకా ముందు ముందు ఎన్నో అనర్థాలు జరిగే అవకాశం ఉంది. ముందు ముందు నువ్వు ఏమైపోతావనే భయమే నన్నీ నిర్ణయం తీసుకునేటట్టు చేసింది.

"ఆరోజు మా ఇంటి దగ్గర ఉండలేదు సరే! మీ ఇంటి దగ్గర ఉండడానికి ఏమైంది ? కన్న తల్లి దండ్రులు కూడా నీకు పరాయి వాళ్ళుగా కనిపించారంటే ఏమనాలి నిన్ను. ఇంక నువ్వు ఎప్పటికీ అమెరికా వొదిలి పెట్టి రావాలనుకోవడం లేదన్న ఊహే నాకు భరించలేనిదిగా అనిపించింది.

అరే....మరీ ఎంత అన్యాయంగా మాట్లాడావు. కాలు కింద పెడితే మట్టంటావు. పేడంటావు, దుమ్మంటావు, ధూళంటావు. నీకు ఒక విషయం తెలుసా! నేను చదువుకునే రోజుల్లో ఏ కాస్త ఖాళీ దొరికినా గేదెల దగ్గర పేడ ఎత్తే వాణ్ణి. పొలం పోయే వాణ్ణి. అన్ని రకాల ఇంటి పనులూ చేసేవాణ్ణి. ఇప్పటికీ తల్చుకుంటే మట్టి పరిమళం ఎంత మధురంగా ఉంటుందో తెలుసా ! పొలాల్లో వీచే పైరగాలి ఎంత ఆహ్లాదకరంగా ఉంటుందో !

వీటన్నిటినీ వొదిలేద్దాం. అమ్మా నాన్నలంటే మన జన్మకు కారకులు కదా! అక్కడకు వొచ్చిన మీ అమ్మానాన్నలతో నైనా ప్రేమగా ఆప్యాయంగా మాట్లాడావా ! అంటీ ముట్టనట్టు ఎవరో పరాయి వాళ్ళతో మాట్లాడినట్టు మాట్లాడతావా! ఈజిట్‌నాట్ ఇన్ హ్యూమన్?"

"అవునూ....! నాకు అక్కడ ఉన్నన్ని రోజులు ముళ్ళమీద కూర్చున్నట్టు ఉన్నమాట నిజం. ఇక్కడ అలవాటు పడ్డ తరువాత ఇంక ఎక్కడా



రవీంద్రభారతి హైదరాబాద్‌లో రసమయి ఆధ్వర్యంలో జరిగిన సభలో "పలుకరించే పరిమళాలు" రుబాయిల సంపుటిని ఆవిష్కరిస్తున్న సి. నారాయణరెడ్డి. చిత్రంలో ఎల్లూరి శివారెడ్డి, పి. విజయబాబు, పి.ఎల్. సంజీవరెడ్డి, గ్రంథకర్త తిరుమల శ్రీనివాసాచార్య, ఆలపాటి బాపన్న, ఎం.కె. రాము ఉన్నారు.

ఉండలేము కదా! అందరూ అంతేనా! మనమేనా! పదే పదే ఆ విషయం గుర్తు చేస్తావెందుకు? ఇప్పటికి ఎన్నిసార్లు ఆవిషయమ్మీద వాదించుకున్నాం. నువ్వెన్ని సార్లు చెప్పినా నేనింతే. ఒక్కసారి అమెరికాకు వొచ్చేశాక ఇంక పదేపదే ఇండియా గురించి మాట్లాడటం ఎందుకు? అందినంత వేరా లగ్జరీన్ అనుభవించడానికే గదా మనుషులు నానా పాట్లూ పడేదీ. అలాంటి స్వర్గ సుఖాలు ఇంత అందుబాటులో ఉంటే నీలాగా ఆలోచించే వాళ్ళని పిచ్చివాళ్ళని గాక ఏమని అంటారు."

"అవును నేను పిచ్చివాడినే. మనుషులతో కలవాలనీ, మాట్లాడాలనీ వాళ్ళతో గడపాలనీ అనుకునే వాణ్ణి కదా! నేను పిచ్చి వాడినే. నువ్వేమో గొప్ప తెలివి కలిగిన దానివి. ఎంత అమెరికాలో ఉన్నా మనుషులు ఇంత దుర్మార్గంగా కూడా ఆలోచిస్తారని నిన్ను చూసిన తరువాతే తెలిసింది.

అరే....సొంత తమ్ముడు....పాపం ఇంజనీరింగ్ చేరడానికి అత్యవసరంగా కొంచెండబ్బు సర్దమని మీనాన్న అడిగితే నువ్వేమన్నావో గుర్తు చేసుకో! ఏ కన్న కూతురైనా అలా మాట్లాడుతుందని ఏ తండ్రయినా ఊహిస్తాడా! వాళ్ళకు ఇస్తే మళ్ళీ వెనక్కు తిరిగి రాదని ఎంత పెద్ద అబద్ధం ఆడావు. నీ సొంత వాళ్ళతోనే అంత కర్కశంగా ప్రవర్తించే దానివి ఇంక పరాయి వాళ్ళు నీకొక లెక్కా"

"అవును.... నేనంతే.... అంతే.... ఏందంట! నేనెలా ఉండాలో నాకు బాగా తెలుసు. అన్నీ మీ ఇష్టమొచ్చినట్టు చెయ్యాల్సిన అవసరం నాకు లేదు. నాకు తోచింది నేను చేస్తాను. ప్రతి విషయంలో మీరు జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదు." ఖరాఖండిగా చెప్పేసిందామె.

"నువ్వు నా భార్యవు అయి ఉండి కూడా ఇంత నిర్దయగా అమానుషంగా ప్రవర్తిస్తుంటే నేను సహించలేకే అకస్మాత్తుగా ఈ నిర్ణయం తీసుకున్నాను.

నాకు నాదేశం కావాలి, నా ఊళ్ళు కావాలి. నా వాళ్ళు కావాలి. వాళ్ళ ఆప్యాయతా అనురాగాలు కావాలి. నా సంస్కృతి సంప్రదాయాలు కావాలి. ఇదొట్టి విడదీసే సంస్కృతి. వాణిజ్య సంస్కృతి. సంగీతం సాహిత్యం....జీవితం....జీవన విధానం అంతా అంతా వ్యాపారం వ్యాపారం. వాణిజ్య విచ్ఛిన్నకర సంస్కృతి. ఇక్కడ మనశ్శాంతి లేని వాళ్ళు ఎంతో మంది మన దేశంలో ప్రశాంత జీవనం గడపడానికి వొస్తున్నారు.

నేను ఇక్కడకు వొచ్చేటప్పుడు వీలైనంత త్వరగా ఇండియాకి తిరిగి పోవాలనుకున్నాను. ఇంతకాలం మానాన్న ఉన్నాడు కాబట్టే ఆయన కోసం అతి కష్టంమీద ఇన్ని రోజులు ఉన్నాను. ఇంక ఒక్క క్షణం కూడా ఉండాల్సిన అవసరం లేదు".

"ఏముందండీ అక్కడ. అంతలా మురిసిపోతున్నారు. ఎటు చూసినా అవినీతి, లంచగొండితనం, కులాల కుమ్ములాటలు,కుళ్ళు రాజకీయాలు. ఎక్కడచూసినా అభద్రత, అసౌకర్యం అలాంటి చోటుకు పోయి ఏం చేస్తారంట."

"ఇక్కడ ఏ నిముషంలో ఏం జరుగుతుందో, ఎప్పుడు ఎందుకు శవాలౌతారో తెలియకుండా ఉంది. అయినా నాకెంతో ఇష్టమైన నా దేశానికి నేను పోవడానికి ఇవన్నీ నాకు అనవసరమైన విషయాలు".

"ఏం చేస్తారో! అక్కడికి పోయి అంతగా సాధించేదేమిటో కొంచెం చెప్పండి చూద్దాం." అతనికి సవాలు విసిరినట్టుగా అడిగింది.

"అక్కడకా అక్కడకు పోతే మనుషుల్తో మాట్లాడతాను. ఆప్యాయతలు పంచే స్నేహితుల్తో మాట్లాడతాను. అన్నిటికీ మించి నన్ను పెంచి, పోషించి, విద్యా బుద్ధులు నేర్పించిన నా దేశం కోసం పని చేస్తాను.

అక్కడ ఉన్నప్పుడు సంగీతం అంటే ఎంతగా పడి చచ్చేవాణ్ణి. పాటలు పోటీల్లో ఎప్పుడూ ఒక ప్రైజ్ నాదే. బొమ్మలు ఎంత బాగా వేసే వాణ్ణి. ఎన్నెన్ని గొప్ప గొప్ప సినిమాలు చూసే వాణ్ణి. అవన్నీ ఇక్కడకు వొచ్చాక ఏమై పోయాయో! సంపాయించడం, కొనుక్కోవడం, ఖర్చు చెయ్యడం కూడ బెట్టటం.... ఇంతేనా జీవితమంటే! ఇక్కడకు వొచ్చాక ఒక్క బొమ్మ గీయగలిగానా! గొంతెత్తి ఒక్క పాట పాడగలిగానా! ఏమైపోయింది నా అర్టంతా. ఈ యంత్రాల మధ్య యంత్రాల వంటి మనుషుల మధ్య నలిగి నాశనమైపోయింది.

పరుగు....పరుగు తప్ప ఏముందిక్కడ? ఎటు చూసినా యాంత్రిక జీవనమే. అటు మనుషులు ఇటు యంత్రాలు. ఏమి తేడా ఉంది? మనసు స్పందనలకి లాలిత్యమైన హృదయానికి....అనుభూతిచెందే మనసులకు రాతి కట్టడాల మధ్యన సాంత్వన ఎలా దొరుకుతుంది? ఇంక ఒక్కక్షణం కూడా ఇక్కడ ఉండలేనునేను.

నాకు శ్రమను నమ్ముకునే మనుషులు కావాలి. ఆత్మీయంగా అల్లుకునే మనుషులు కావాలి. అందుకే నేను ఇక్కడ నుండి ఎంత త్వరగా వెళ్ళ గలిగితే అంత త్వరగా వెళ్ళ దలుచుకున్నాను.

"ఇది నీ ఒక్కడి వ్యవహారం కాదు. నువ్వు ఇక్కడ వున్నావనే నిన్ను పెళ్ళి చేసుకున్నాను. ఉన్నట్టుండి ఇండియాకి వెళతానంటే ఎలా వీలవుతుంది. ఎట్టి పరిస్థితుల్లోను కుదరదు. నా కలల్ని కుప్ప కూల్చుకుని ఇండియాకి రాలేను."

"మనకు పెళ్ళి కుదిరినప్పుడు అమెరికాలో ఉన్నాను కాబట్టి ఉన్నానని చెప్పాను అంతే గాని శాశ్వతంగా ఇక్కడే ఉంటానని ఎప్పుడూ నీతో చెప్పలేదే! అదే వాళ్ళే ఉద్యోగం పీకేస్తే అప్పుడేం చేస్తావు?"

"ఇంకో చోట ప్రయత్నిస్తాం. అదీ పోతే ఇంకోటి....ఎంత మంది ఇల్లీగల్‌గా ఉండడము లేదిక్కడ. అందరూ పోతే నలుగురుతో పాటూ మనమూ పోతాం. అంతే గానీ ఇప్పుడు పోవడము మాత్రము కుదరదు.

మీకు తెలుసా! నాకు పుట్టే కొడుకు కూడా ఇండియాలో కాకుండా అమెరికాలోనే పుట్టాలని అక్కడ ఉన్నప్పుడు అబార్షన్ చేయించుకున్నాను ఎందుకోసం. పుట్టుకతోనే నా కొడుక్కు అమెరికా సిటిజన్ షిప్ వొస్తుందనే ఆశతోనే కదా నేను అలా చేసింది."

"అవున్లే! ఆరోజేదో నన్నడిగి నిర్ణయం తీసుకున్నట్టు. నీ ఇష్టప్రకారం నువ్వు చేశావు."

"అన్నీ నిన్నడిగి చెయ్యాలా ఏంటి నాకూ కొన్ని అభిప్రాయాలుంటాయి. ఏదేమైనా ఇప్పుడు ఇండియాకు వెళ్ళడానికి మాత్రం వీల్లేదు. అసలా మాట ఎలా అనగలుగుతున్నావు వినోద్. ఇప్పటికీ ఆ విషయాన్ని జీర్ణించుకోలేక పోతున్నాను.

అక్కడకు వెళ్తే నా ఫ్రెండ్సందరికీ ముఖం ఎలా చూయించను. చస్తే ఎప్పటికీ ఇండియాకు రానని చెప్పేశాను. మా వాళ్ళతో ఎవరితోను సరిగా మాట్లాడను కూడా మాట్లాడడం లేదు. ఇప్పుడు అక్కడకు పోతే వాళ్ళంతా నన్నెలా రిసీవ్ చేసుకుంటారో చెప్పండి మీరు."

"అందుకే ఎప్పుడూ చెబుతూ ఉంటాను నీకు, ఎంత డబ్బున్నా మనిషికి అహంకారం పెరగకూడదని. అమెరికాలో ఉంటే మాత్రం మనుషుల్తో మాట్లాడకూడదా! మరీ అంత గర్వం పెరుగుతుందా! నీకు అవసరానికి మనుషుల్ని ఉపయోగించుకుని వొదిలేయడమే తెలుసు. ఆ తరువాత వాళ్ళు ఏమైపోయినా నీకు అవసరం లేదు.

అంతా లెక్కలు....లెక్కలు...ఏ పని చెయ్యాలన్నా లెక్కలు. ఏమి తినాలన్నా లెక్కలే. ఎక్కడికి వెళ్ళాలన్నా లెక్కలే....ఈ కేలిక్యులేషన్స్‌తో ఎంత విసిగి పోయాన్నేను. అందరితో ఎందుకు కలిసిపోలేక పోతున్నానో తెలుస్తుందా!

ఇక్కడికి వొచ్చిన వెంటనే అర్థమైంది నాకు. ఇక్కడ ఎక్కువ కాలం ఉండలేనని. అయినా పంటి బిగువున భరిస్తూ ఇంత కాలమూ నెట్టు కొచ్చాను. అసలీ నేచర్‌లోనే అడ్జస్ట్ కాలేకపోతున్నాను నేను. అందరితో ఎందుకు కలిసిపోలేక పోతున్నానో తెలుస్తుందా! ఒక లిమిటెడ్ ఏరియా. ఈ సర్కిల్లోనే గిరిగీసుకుని ఉండడం నా వల్లకాదు. విశాలమైన భారతావనిని చుట్టి రావాలని, కళలకు కాణాచి అయిన నాదేశాన్ని వొదిలి ఇక్కడ ఎవరికీ తెలియకుండా ఏదో మారుమూల డాలర్లు సంపాయించుకుంటూ, కూడబెట్టుకుంటూ, వాటిని చూసుకుంటూ బతకడం నావల్లకాదు.

అస్సలు ఇదేనా జీవిత మంటే! డబ్బుకి అతీతమైన జీవితం చాలా ఉంది. ఆ విషయంనీకు తెలియదు. కనీసం తెలుసుకోవాలనైనా ఎప్పుడూ ప్రయత్నించవు.

ఇక్కడ ఉంటున్నా నా స్నేహితులూ బంధువులూ....అందరూ....అందరూ నా కనుసన్నల్లోనే ఉన్నారు. ఎప్పుడూ నువ్వు అంటుంటావు గుర్తుందా! ఎందుకండీ గంటలు గంటలు వాళ్ళతో మాట్లాడి టైమ్ వేస్ట్ చేస్తారని. అది వేస్ట్ అని నేనెప్పుడూ అనుకోలేదు. ఎప్పటికప్పుడు ఇండియాలో ఏం జరుగుతుందో తెలుసుకుంటూనే ఉన్నాను. నా ఫ్రెండ్స్ అందరూ అంత దూరంలో ఉన్నా నాతోనే ఉన్నట్టు ఉంటారు.

ఎప్పుడెప్పుడు అక్కడకుపోతానా అని వాళ్ళంతా ఎదురెదురు చూస్తున్నారు. పోయి పోవడంతోనే అందరమూ కలిసి మా ఊళ్ళో చెయ్యాల్సిన పనులు చాలా ఉన్నాయి. ఈ నిర్ణయం తీసుకున్నప్పటి నుండీ నేను ఎంత ఆనందంగా ఉన్నానో చెప్పలేను.

మనిషికి కావాల్సింది డబ్బే కాదు. ఆనందంగా ఉండడం చాలా ముఖ్యం. మనమే కాదు మన చుట్టు పక్కల వాళ్ళు కూడా ఆనందంగా ఉండాలని కోరుకోవాలి."

"మీరు ఎన్ని రకాలుగానైనా చెప్పండి, నేను మాత్రం ఇండియాకి రావడము లేదు. నాకు ఊహ తెలిసినప్పటి నుండీ నా కోరిక ఇది. ఇక్కడకు రావాలి. ఇక్కడే ఉండి పోవాలి. నా పిల్లలు పెద్ద వాళ్ళయి ఇక్కడే గొప్ప వాళ్ళు కావాలి. ఈ కలల్తోనే బతికాను. అందుకే మంచి మంచి సంబంధాలు వొచ్చినా కేవలం అమెరికా సంబంధం కోసమే ఎన్ని సంవత్సరాలో ఎదురు చూశాను.

అయినా మీరు పిచ్చివాళ్ళు కాకపోతే ఇక్కడకు వొచ్చే వాళ్ళే గానీ తిరిగి పోయేవాళ్ళు ఎవరైనా ఉంటారా చెప్పండి. మిమ్మల్ని చూస్తుంటేనే జాలేస్తుంది పాపం." ఎగతాళి చేస్తూ చెప్పింది.

"నా గురించి నువ్వంతగా జాలి పడాల్సిన అవసరం లేదులే. నేను ఎక్కడ ఎట్లా ఉండాలో, జీవితమంటే ఏమిటో జీవితంలో సంతోషంగా ఎలా ఉండాలో కూడా తెలుసులే. సాహిత్యమూ, కళలూ, సంస్కృతితో ముడి పడిపోయిన జీవితం నాది. కేవలం కొంతకాలం అత్యవసరమైతే నే వాటన్నిటికీ దూరంగా ఉన్నాను. ఇప్పుడు ఆ అవసరం కూడా తీరిపోయింది. ఆ కలలు కన్న మానాన్న పోయాడు. మా అమ్మకు కూడా నా అవసరం చాలా ఉంది. అందుకే అక్కడకు వెళుతున్నాను."

ఆమె మొహం జేవురించింది. కళ్ళు ఎరుపెక్కి, కనుగుడ్లు నిండా నీళ్ళు సుడులు తిరుగుతున్నాయి. కళ్ళు కోపంతో చేతుల్తో రుద్దుకుంది.

"సరే నువ్వు అంత గట్టిగా నిర్ణయించుకున్న తరువాత నాకు మాత్రం నాదైన అభిప్రాయం ఉండదా ఏమిటి?"

"నేనేం కాదన్లేదే! నీ అభిప్రాయం కూడా చెప్పు"

"ఎట్టి పరిస్థితుల్లోనూ నేను ఇక్కడ నుండి కదిలే ప్రసక్తే లేదు. నాది కాదూ అనుకుని వొచ్చాను ఆదేశాన్ని. ఈ దేశంలోనే ఉండి పోవాలని నేను కన్న కలల్ని నిజం చేసుకుంటాను."

"అంటే నాతో రావా!"

"నాతో సంబంధము లేకుండా నీ నిర్ణయం నువ్వు తీసుకున్న తరువాత నితో అవసరమేంది. నిర్ణయం తేసుకుంది నువ్వు. అంటే వెళ్ళేది కూడా నువ్వే. నీ వెంటే బడి రావాల్సిన అవసరం లేదు నాకు.

నాకు నేను స్వతంత్రంగా బతగ్గలను. ఇంతకాలం అమెరికాలో ఉండి ఆ మాత్రం నేర్చుకున్నానులే!"

"మధూ నువ్వు ఏమాలోచిస్తున్నావో తెలుసా నీకు!"

"నాకు బాగా తెలుసు. నీకు ఏమీ తెలియదు. వొట్టి సెంటిమెంటల్ ఫూల్‌వి. ఇప్పుడు కాలం ఎలా ఉంది? ఎదగాలి. మనిషి పైపైకి ఎదగాలి. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఎదగాలి. కింద ఉన్న వాళ్ళతో నీకేం పని. నువ్వెందుకు ఆలోచిస్తావు? ఆలోచించేవాడు ఎప్పటికీ పైమెట్టు ఎక్కలేడు.

ప్రపంచమంతా ఒక వైపుకు పోతుంటే పిచ్చివాడిలా నువ్వు మనుషులు కావాలి. మనుషుల్తోనే ఉంటాను అంటూ మాట్లాడుతున్నావు. అప్పుడప్పుడు నువ్వు చెప్తుంటే ఏమోనని అనుకునే దాన్ని నిజంగా నువ్వు పిచ్చివాడివే. నువ్వు చెప్పినవన్నీ నేనూ ఆచరించాలని చెప్పేవాడివి. ఇంకా నయం నీ మాటలు విని ఉంటే నాక్కూడా పిచ్చి ఎక్కి ఉండేది. ఇండియా పిచ్చి...అమ్మో" తలాడిస్తూ చెప్పిందామె.

"అయితే నాతో రానంటావు. అంతేనా....ఇదే చివరి మాటా! మీ అమ్మా నాన్నలతో మాటాడిం తరువాత నీనిర్ణయం చెప్పు"

"నేనెవ్వరితోనూ మాట్లాడాల్సిన అవసరము లేదు. నేనేం చిన్నపిల్లనా. నేనేం చెయ్యాలో నాకేం కావాలో నాకు బాగా తెలుసు.

నువ్వు వెళ్ళిపోయినా....ఇక్కడే ఈ ఇంట్లోనే ఉంటాను" చాలా ధీమాగా చెప్పింది.

"ఆ అవకాశం ఎంత మాత్రం లేదులే!"

"ఏం! నాకు మాత్రం ఇంటి మీద హక్కులేదా!" ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ అడిగింది.

"మన ఎసెట్స్ ఇక్కడ ఏంలేవు. అన్నిటినీ ఎప్పుడో సేల్ చేసేశాను. ఒక వీక్ డేస్‌లో ఈ ఇంటిని వెకేట్ చెయ్యాలి"

"వ్వాట్ నిజమా!" అదిరిపడిందామె.

"యస్ అన్ని ట్రాన్సాక్షన్స్ అయిపోయాయి. నా జాబ్‌కి రిజిగ్నేషన్ లెటర్ కూడా ఇచ్చేశాను. ఇక్కడ ఇక మనదంటూ ఏమి లేదు"

"షిట్ అంత పని చేశావన్నమాట" ఆమెకు నాభి నుండి ఏడుపు తన్నుకు వొచ్చేసింది. ఒక్కసారిగా ఉన్నట్టుండి చుట్టూ ఎడారి ఆవరించినట్టు అనిపించింది. అన్ని దారులూ మూసుకుపోయాయని తెలిసి భోరుమని ఏడ్చింది.

"ఎంతైనా ఇన్నాళ్ళు నాతో కలిసి కాపురం చేసిన భార్యకదా! తెలుసో తెలియకో ఏదో అంటుందిలే అనుకునేవాడిని. కానీ నేను చెప్పిన విషయాన్ని నువ్వు కాదంటున్నావు కాబట్టి నా పరిధిలో నీకు ఏ సహాయం అవసరమైనా చేస్తాను. దానికి నువ్వేం మొహమాట పడాల్సిన అవసరం లేదు."

ఆ మాటలు విన్న ఆమె చురుగ్గా చూసింది.

ఏడుపుని తనలో తానే దిమింగుకుని ఒక నిర్ణయానికి వొచ్చినట్టుగా "ఆల్‌రైట్ మీ ఇష్టప్రకారమే చెయ్యండి" అంటూ చెంపల మీదుగా జారిన కన్నీటిని తుడుచుకుంది.

"నాకూ ఫ్రెండ్స్ ఉన్నారు. నేను వాళ్ళ దగ్గరకు వెళతాను" చివరగా తన నిర్ణయాన్ని ఖచ్చితంగా చెప్పేసింది.

"సరే నీ ఇష్టం నేను చెప్పాల్సిందంతా చెప్పాను. మీ వాళ్ళకు కూడా ఒకసారి ఫోన్ చేసి చెప్పేస్తే నా బాధ్యత తీరిపోతుంది.

ఇంకో విషయం నానీ గాడి విషయమేం చేద్దాం. నానీని నువ్వు తీసుకుంటావా! నన్ను తీసుకుని వెళ్ళమంటావా! ఆ నిర్ణయం కూడా నీకే వొదిలి వేస్తున్నాను."

"ఈ పరిస్థితుల్లో నేను ఇంకొకరిని భరించే స్థితిలో లేను మీరే తీసుకుని వెళ్ళి మీ ఇష్టానుసారం పెంచుకోండి" కొంచెం నిష్ఠూరం ధ్వనించింది ఆమె మాటల్లో.

"సరే అలాగే తీసుకువెళతాను. అంతకంటే సంతోషం ఏముంది"

అన్ని నిర్ణయాలూ జరిగిపోయాయి. ఇన్నాళ్ళు కలిసి మెలిసి జీవితాన్ని పంచుకున్న ఆమె రానందుకు బాధగా ఉంది. అభిప్రాయాలు కలవనపుడు కలిసి ఉండడం కంటే విడిపోవడమే మేలు. ఈ మాటలు అనుకున్న తరువాత వినోద్ మనసు గాలిలో దూది పింజలా తేలిపోసాగింది. మాధవి మనసు కల్లోల సాగరంలా ఉంది. తన భవిష్యత్తు గురించి ఆలోచించు కోవడములో ఆమె తల మునకలైపోయింది.